# ఓటమి భయంతోనే దాడులు

- చేతగాని కాంగ్రెస్‌ను శాశ్వతంగా బొందపెట్టాలె
- 60ఏండ్లు పాలించి అచ్చంపేటను అదోగతిపాలు చేశారు
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- కాంగ్రెస్, బీజేపీ నుంచి గులాబీ పార్టీలోకి భారీగా చేరికలు



ప్రభుత్వ విప్ గువ్వల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 28 : 60 ఏండ్లలో సాధించని అభివృద్ధిని కేవలం పదేండ్లలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో చేసి చూపించామని, ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడడం సిగ్గుచేటని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండలంలోని చేదురుబావి తండాకు చెందిన 10మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం బీఆర్‌ఎస్ నాయకుడు జైపాల్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి విప్ గువ్వల బాలరాజు గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిలో పరుగులు పెడుతున్నదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను కండువాలు మార్చుతున్నారన్నారు. ప్రశ్నించిన బీఆర్‌ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పదేండ్లలో చేసిన అభివృద్ధే తమను గెలిపిస్తుందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, వారిని నమ్మితే నట్టేట ముంచడం ఖాయమన్నారు.

**సొంత గూటికి వార్డుమెంబర్లు..**

అమ్రాబాద్, అక్టోబర్ 28 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో వివిధ పార్టీల నేతలు బీఆర్‌ఎస్‌లోకి భారీగా వచ్చి చేరుతున్నారు. పదర మండలంలోని చిట్లంకుంటకు చెందిన ఇద్దరు బీఆర్‌ఎస్ వార్డుమెంబర్లు, ఇతర నాయకులు కాంగ్రెస్ నాయకులు ప్రలోభాలతో పార్టీలో చేర్చుకున్నారు. తిరిగి వారు శనివారం ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. వీరితోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు సైతం బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, బీకే లక్ష్మాపూర్‌కు 60మంది కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చెన్నకేశవులు, రవీందర్‌రెడ్డి, శ్రీరాంనాయక్, రాజు, రాంబాబు, ఎల్లయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నాయకుల చేరిక..**

ఉప్పునుంతల, అక్టోబర్ 28 : మండలంలోని మామిళ్లపల్లి, వెల్టూర్, ఉప్పునుంతలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీను, కృష్ణ, బాలస్వామి, ఎల్లయ్యయాదవ్, రాంప్రసాద్, చిన్నజంగయ్య, పరమేశ్ పాల్గొన్నారు.

**100 మంది చేరిక..**

చారకొండ, అక్టోబర్ 28 : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో చారకొండ మండల కేంద్రానికి చెందిన 100 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ గుండె విజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు యాదయ్యగౌడ్, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ ప్రశాంత్‌నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరిగౌడ్, నాయకులు చండీశ్వర్‌గౌడ్, జానపండు, పర్వతాలుగౌడ్, ఖలీల్ పాల్గొన్నారు.

**ఉమ్మాపూర్ నుంచి..**

వంగూరు, అక్టోబర్ 28 : మండలంలోని ఉమ్మాపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఐదు మంది కార్యకర్తలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజి, నాయకులు సిద్ధు, పర్వతాలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

- నామినేషన్ డిపాజిట్ కోసం ప్యాకెట్ మనీ అందజేత

## గువ్వలపై చిన్నారుల అభిమానం



ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ప్యాకెట్ మనీ అందజేస్తున్న చిన్నారులు

అచ్చంపేట, అక్టోబర్ 28 : అచ్చంపేటలో చిన్నారులు సైతం ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై అభిమానాన్ని చాటుకుంటున్నారు. అచ్చంపేట బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎన్నికలో బరిలో నిలువడంతో నామినేషన్ డిపాజిట్ కోసం అచ్చంపేటకు చెందిన ఇద్దరు చిన్నారులు సోమేష్ చౌహాన్, వరుణ్‌చౌహాన్ శనివారం ఎమ్మెల్యే నివాసగృహంలో కలిసి రూ.3,220లు అందజేశారు. దాచుకున్న ప్యాకెట్‌మనీ అందజేసి గువ్వల బాలరాజుపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గువ్వల చిన్నారులను అభినందించారు.

# కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరు

- కర్ణాటకలో ఇచ్చిన గ్యారెంటీలకే దిక్కులేదు
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 28 : గ్యారెంటీలేని కాంగ్రెస్‌పార్టీని ప్రజలు నమ్మరని, ఎన్నికల సమయంలో ఆపద మొక్కులు మొక్కుకుంటూ గ్రామాలకు వస్తున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ మండలం పెద్దాపూర్, గుడిపల్లి, గన్యాగుల, పెద్దముద్దునూర్ ఎమ్మెల్యే మర్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఇచ్చిన గ్యారంటీలకే దిక్కులేకుండా పోయిందని, తెలంగాణలో ఏదేదో చేస్తామని చెబితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని వారు ఇప్పుడెలా ఇస్తారని ప్రశ్నించారు. గతానికి, నేటి అభివృద్ధి ఎలా ఉందనేది ప్రజలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో ఉన్న ఊరిని, ఇంటిని వదిలి పిల్లాపాపలు, ముసలోళ్లతో బతుకుదెరువుకోసం వలస వెళ్లేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిస్థితులు తారుమారయ్యాయన్నారు. ప్రస్తుతం తెలంగాణకే ఇతర ప్రాంతాల నుంచి బతుకుదెరువుకోసం వలస వస్తున్నారంటే ఎంత అభివృద్ధి సంతరించుకున్నదో ప్రజలు తెలుసుకోవాలన్నారు. గతంలో కరెంటు అడిగితే కాల్చి చంపారని, తాగునీరు లేక హరిగోసపడ్డామన్నారు. ప్రమాదవశాత్తు రైతు చనిపోతే కనీస సాయం చేయలేకపోయారని విమర్శించారు. సీఎం కేసీఆర్ రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, సాగుకు 24గంటల ఉచిత విద్యుత్ అందించి దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు అండగా నిలబడుతున్నారన్నారు. శంకుస్థాపనలతోనే ప్రాజెక్టులను వదిలేస్తే వాటిని పూర్తి చేసి రైతులకు నియోజకవర్గంలో 80 శాతం సాగునీరు అందించడం జరిగిందన్నారు. వ్యవసాయాన్ని పండుగలా చేశామన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చి రాష్ట్రమంతా తాగునీటిని అందిస్తున్నామన్నారు. చేతగాని వృద్ధులకు, ఒంటరి మహిళలు, వితంతువులకు ఆసరాగా ఉండేందుకు పింఛన్లు పెంచి ఇస్తున్న ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మిగిలిన 20% సాగు నీళ్లు అందజేస్తామన్నారు. ఈరోజు ప్రతి రైతు గుండెమీద చేయి వేసుకొని బతుకుతున్నారన్నారు. గతంలో నాగర్‌కర్నూల్‌కి మెడికల్ కళాశాల వస్తే అప్పటి నాయకులు అమ్ముకున్నారని, నేను మెడికల్ కళాశాల తెచ్చానని గుర్తుచేశారు. అంబేద్కర్ సాక్షిగా చెపుతున్నానని, ఈసారి గెలిపిస్తే ఇంజినీరింగ్ కళాశాల తెస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీశైలం పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం ఆశీర్వదించండి

- అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- పెంట్లవెల్లిలో ఎన్నికల ప్రచారం



బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పెంట్లవెల్లి, అక్టోబర్ 28 : బీఆర్‌ఎస్ హయాంలోనే కొల్లాపూర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ప్రధాన రోడ్ల వెంట దుకాణాదారులను ఆప్యాయంగా పలుకరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కొద్దికాలంలోనే మండలంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన జూపల్లి కృష్ణారావు నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. ఎమ్మెల్యే బీరం ప్రచారంలో ప్రజలు భారీగా పాల్గొని మద్దతు తెలిపారు. మండల కేంద్రం సమీపంలోని చౌట చెరువులో చేపలు పడుతున్న మత్స్యకారులను పలుకరించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఉండి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. పెంట్లవెల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే పెంట్లవెల్లిలో జూనియర్ కళాశాల మంజూరు, విద్యుత్ సబ్‌స్టేషన్, చౌటచెరువుపై మినీ ట్యాంక్ బండ్, ఎంగంపల్లి తండా వాగుపై చెక్ డ్యాంతోపాటు, హైలెవల్ వంతెన తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. మాటల మనిషిని కాదని, చేతల్లో చేసి చూపిస్తానన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిక..**

మండలంలోని మాధవస్వామినగర్‌లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ లక్ష్మితోపాటు మరో 15మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**వాల్మీకి మహర్షికి పూజలు..**

వాల్మీకి జయంతి సందర్భంగా మండల కేం ద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బీరం పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం వాల్మీకి కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. చౌటచెరువు కట్ట వెడల్పుతోపాటు మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం చేపట్టేందుకు సీఎం కేసీఆర్ సహకారంతో రూ.10కోట్ల నిధులను మంజూరు చే యించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఎంగంపల్లి తండా వాగుపై రూ.9.60కోట్లతో చెక్ డ్యాంతోపాటు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సిం గిల్ విండో చైర్మన్ విజయరామారావు, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్లా, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రఫీ, రామకృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు రమణయాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు, నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, గౌస్, విష్ణుగౌడ్, నాగరాజు, కృపావరం పాల్గొన్నారు.

# గువ్వల బాలరాజు హ్యాట్రిక్ ఖాయం



మాట్లాడుతున్న మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్

వంగూరు, అక్టోబర్ 28 : బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్, అచ్చంపేట బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లిలో బీఆర్‌ఎస్ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం రైతుబంధును ఆపాలని ఈసీకి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. పుట్టిన శిశువు నుంచి వృద్ధుల వరకు అన్ని రకాలుగా స్కీంలను అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ ఒక్కరే అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అదోగతి పాలవుతుందని, బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కుతుందన్నారు. అచ్చంపేటలో పదేండ్లలో ఊహించని విధంగా గువ్వల బాలరాజు అభివృద్ధి చేశారన్నారు. మరోసారి ఆదరించాలని ప్రజలను కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

MBA/B.Ed
Seats are available with or without entrance
☎ : 9866958815 9392639172 9866957188